## కేడీసీసీ బ్యాంకులో చోరీకి యత్నం

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకులో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చోరీకి విఫలయత్నం చేసినట్లు అధికారులు సోమవారం తెలిపారు. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పక్కన కేడీసీసీ బ్యాంకు పునర్నిర్మాణ పనులు చేపట్టారు. తూర్పువైపు ప్లాస్టర్ చేసేందుకు వీలుగా పరాంచ వేసుకోగా దొంగలు తడకల పైనుంచి పై అంతస్తులో ఉన్న అల్యూమినియం కిటికీలను ధ్వంసం చేసి బ్యాంకులోకి ప్రవేశించారు. లాకర్‌ను పగులగొట్టేందుకు ప్రయత్నం చేసి, ఫైళ్లను చిందరవందరగాపడేసి పారిపోయారు. ఈ దృశ్యం సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్యాంకు మేనేజర్ సంపూర్ణ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్‌ఐ ప్రేమ్‌దీప్ వివరాలు సేకరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హరిత మహోత్సవం
- మొక్కనాటిన ఎస్పీ


వేములవాడ: విద్యార్థినులతో కలిసి మొక్క నాటి నీటిని పోస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జూన్ 19: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో హరితమహోత్సవం నిర్వహించగా సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో పాల్గొని మొక్క నాటి మాట్లాడారు. అడవుల పెంపకంలో భాగంగా దేశంలో ఎక్కడాలేని విధంగా హరితహారం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకరమైన జీవాన్ని అందజేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సీఐలు అనిల్‌కుమార్, ఉపేందర్, కృష్ణకుమార్, బన్సీలాల్, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### గ్రీవెన్స్ డేతో సత్వర న్యాయం

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 27 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

వేములవాడ, జూన్ 19: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి మొక్కలు నాటాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. సోమవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి హరితమహోత్సవంలో పాల్గొన్ని మాట్లాడారు. కాలుష్య రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన హరితహారం భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హరితహారం విజయవంతంగా అమలు కావడంతో తొమ్మిదేండ్లలో రాష్ట్రంలో 8 శాతం అడవులు పెరుగడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి వాటిని రక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, వేములవాడ రూరల్ సీఐ బన్సీలాల్, ఎస్‌ఐలు ప్రశాంత్‌రెడ్డి, వెంకట్‌రాజం, రామ్‌రెడ్డి, నాగరాజు, ఏఎస్‌ఐ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా హరితోత్సవం


ఇల్లంతకుంట: హరితోత్సవంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి తదితరులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా జరిపారు. సోమవారం వెంకటాపూర్‌లో ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ కోల అంజవ్వతో కలిసి మొక్కలు నాటి వన సేవక్‌ను శాలువాతో సన్మానించారు. పదిరలోని అర్బన్ లంగ్స్ స్పేస్ పార్క్‌లో ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌రావు, ఎఫ్ఎస్‌వో బాపురాజు ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు మొక్కలు నాటారు. ఎంపీడీవో చిరంజీవి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

### హరిత హారంతో ఆకుపచ్చ పల్లెలు

సిరిసిల్ల రూరల్, జూన్ 19: తెలంగాణకు హరితహారంతో పల్లెలు ఆకుపచ్చగా మారాయని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. ఎంపీడీవో లచ్చాలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పడిగెల రాజు, సర్పంచ్ అంకారపు అనిత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,ఈజీఎస్ ఏపీవో నాగరాజు, సూపరింటెండెంట్ విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు దుర్గాప్రసాద్, గుగ్గిల్ల లావణ్య, గుగ్గిల్ల ఆంజనేయులు గౌడ్, రామాగౌడ్, ఎండీ హమీద్, సద్ద రోజా, బండి లక్ష్మణ్, నర్సయ్య ఉన్నారు. తంగళ్లపల్లి ఠాణాలో సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ మొక్కలు నాటారు. మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఎస్‌ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

### ఉరూరా హరితోత్సవం


ముస్తాబాద్, జూన్ 19: ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సర్పంచ్ గాండ్ల సుమతి మొక్కలు నాటారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరిగౌడ్ , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, సర్పంచులు గౌతంరావు, కల్వకుంట్ల వనజ, జనగామ భాగ్యశ్రీ ఉన్నారు



ముస్తాబాద్: మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు

### మొక్కలను పెంచడం అందరి బాధ్యత

ఇల్లంతకుంట, జూన్ 19 : మొక్కలు పెంచడం అందరి బాధ్యతని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చల్ల నారాయణ, ఎంపీడీవో మీర్జా, ఏపీవో చంద్రయ్య, ఎంపీటీసీ తీగల పుష్పలత, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిపేట: మొక్క నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు

## ఆదర్శలో పెరుగుతున్న అడ్మిషన్లు


ఆదర్శ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తున్న తల్లిదండ్రులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో రోజురోజుకూ అడ్మిషన్లు పెరుగుతున్నవి. సోమవారం వరకు ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కొత్తగా 70 మంది విద్యార్థులు చేరగా, ఉన్నత పాఠశాలలో 104 మంది అడ్మిషన్ తీసుకున్నట్లు హెచ్ఎం తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దబ్బెడ హనుమాండ్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుబేరస్వామి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తామని పేర్కొన్నారు.

## రామాలయ అభివృద్ధికి ప్రతిపాదన


రవీందర్‌రావుకు ఆలయ ప్రతిపాదనలు అందిస్తున్న సర్పంచ్ శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్

గంభీరావుపేట, జూన్ 19: మండల కేంద్రంలోని అతి పురాతన రామాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు సోమవారం సర్పంచ్ కటకం శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్ అందజేశారు. 700 సంవత్సరాల చరిత్ర గల పురాతన రామాలయానికి మంత్రి కేటీఆర్ సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, వైస్ ఎంపీపీ దోసల లత, ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, పత్తి స్వామి, రాజుగౌడ్, గంద్యాడపు రాజు, లింగం యాదవ్, రాజనర్సు, దోసల రాజు, నాగారపు దేవేందర్, ఆనందం, యాదిలాల్, అక్కపల్లి బాలయ్య, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## కోరెంలో డీఎస్పీ విచారణ

బోయినపల్లి, జూన్ 19: కోరెంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి సోమవారం విచారణ జరిపారు. చందుర్తి మండలం లింగంపేటకు చెందిన బండారి శివ రెండేళ్ల క్రితం కోరెంలో బీరప్ప ఉత్సవాలకు వచ్చాడు. నమిలిగొండుపల్లి, కోరెం, అనంతపల్లి గ్రామాలకు చెందిన కొందరు యువకులతో జరిగిన ఘర్షణలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాలు ఆదివారం లింగంపేటలో రాస్తారోకో చేయగా డీఎస్పీ బాధితులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కోరెంలో విచారణ చేపట్టి అనుమానితులను మంగళవారం తనకార్యాలయానికి రావాలని చెప్పారు.

## మధ్యాహ్న భోజనం పెట్టాలి

కలెక్టరేట్, జూన్ 19: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్ సోమవారం కలెక్టరేట్‌లో ఏవో గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. ఇక్కడ ఎస్ మధుసూధన్ గౌడ్, కనపర్తి జగదీశ్వర్, అన్నల్‌దాస్ అనంత్‌కుమార్ తదితరులు ఉన్నారు.